# రక్షా బంధనం

ఆగస్టు 12న రాఖీపౌర్ణమి

- డా.టి.కళ్యాణీ సచ్చిదానందం

"ఈశానస్సర్వ విద్యానం, మీశ్వర సర్వభూతానామ్!
బ్రహ్మోతి పతి బ్రహ్మోణోతి పతి బ్రహ్మ-
శివోమే అస్తు సదా శివోమ్!'
'తత్పురుషాయ విద్మహే, మహాదేవాయధీమహి,
తన్నో రుద్రః ప్రచోదయాత్!"

వేదమంత్రాల ఘోషలో ఆ ప్రాంతమంతా నినదిస్తున్నది. దానవ చక్రవర్తి బలి చేత మహాదేవునికి ప్రీతిగా యజ్ఞం చేయిస్తున్నాడు గురువు శుక్రాచార్యుడు. స్వర్గ, మర్త్య లోకాలను జయించి ఇంద్రుని పద భ్రష్టుడిని చేసి ఆనందంలో భార్యాసమేతంగా కూర్చుని యజ్ఞ విధి నిర్వహిస్తున్నాడు బలి చక్రవర్తి.

దానశీలుడు, ధర్మ పరాయణుడైన ఆ దానవపతి చేస్తున్న యజ్ఞం చూడడానికి వచ్చిన మునిగణాలతో కళకళలాడుతున్నది యజ్ఞ వాటిక.

యజ్ఞం పరిసమాప్తి కాబోతున్న సమయం... పూర్ణాహుతి సమర్పించడానికి లేచాడు బలి చక్రవర్తి.

సరిగ్గా అదే సమయంలో వేయి సూర్యులు ఒక్కసారిగా ఉదయించినట్లు దివ్యతేజంతో ప్రకాశిస్తూ ప్రవేశించాడు ఆ యజ్ఞ వాటికలోకి భూమికి జానెడెత్తున్న మరుగుజ్జు వటువు. చిన్న ఛత్రం తలకు ఆచ్ఛాదనగా పట్టుకుని బుడి బుడి నడకతో బలి చక్రవర్తిని సమీపించి-

"ఓ దానవ సార్వభౌమా! నీకు స్వస్తి కలుగుగాక!" అంటూ ఆశీర్వదించాడు చిరునవ్వు పెదాలమీద చిందులాడుతుంటే సూటిగా చూస్తూ, మేఘ గంభీర స్వరంతో.

ఆ వటువును చూస్తూ రెప్ప వేయడం మరచిపోయాడు బలి.

'ఆహా ఏమా ముఖవర్చస్సు? ఆ కళ్లల్లో ఎంతటి ఆకర్షణ. ఎంత ప్రసన్నంగా చూస్తున్నాయి తన వైపు. ఆ మాటలలోని మాధుర్యం వర్ణించడం ఎవరి తరమూ కాదేమో! ఎవరీ వటువు? ఎందుకతనిని చూస్తూ పరవశించిపోతున్నది తన హృదయం? చేతిలోని వస్తువులు అప్రయత్నంగా జారవిడిచి రెండు చేతులూ సాచి సాదరంగా ఆహ్వానిస్తూ-

"ఓ బాలకా! నీకు స్వాగతం. నీ రాకతో ఈ భువి పవిత్రమైంది. వామనాకారుడవై వింతగా గోచరిస్తున్న నీ పరిచయ భాగ్యం కలిగించు" అన్నాడు సంభ్రమాశ్చర్యాలు పెనవేసుకున్న గొంతుతో.

"ఓ రాజా! ఎవరినైనాగానీ నన్ను నీ ఆత్మీయునిగానే భావించు. నీ దాన నిరతి గూర్చి విని నిన్ను యాచించాలన్న ఉద్దేశ్యంతో వచ్చాను. నేను కోరినది ఇవ్వగలవా?" అన్నాడు వటువు గంభీరంగా చూస్తూ.

"తప్పకుండా. అడుగు బాలకా! నీకేం కావాలి? మణిమాణిక్యాలా? ధనధాన్యాలా? రాజభోగాలా? నీకేమి కావాలో నిర్భయంగా అడుగు. నీవు కోరినది ఇస్తాను" అన్నాడు బలి ఆనందంతో మైమరచిపోతూ.

అంతవరకూ మౌనంగా నిలబడి సాలోచనగా ఆ వటువువైపే తీక్షణంగా చూస్తూ ఉండిన శుక్రాచార్యుడు తేరుకుని-

"ఆగు దానవేంద్రా! ఆ కపట వటువును చూసి మాయా మోహితుడవు కావద్దు. కోరినది ఇస్తానని మాట ఇవ్వకు. యధోచితంగా సత్కరించి సాగనంపు. యజ్ఞ దీక్షకీ విధంగా అంతరాయం ఏర్పడడం అనర్థదాయకం. వివేకంతో విచక్షణా జ్ఞానివై ప్రవర్తించు" అంటూ హితం చెప్పాడు.

ఆ మాటలకు చిన్నగా నవ్వుతూ "దానవ గురువంతటివారు నావంటి చిన్నబాలుని, వామనాకారుని చూసి ఇంతగా భయపడడం, దానవేంద్రుని యశస్సుకు తగని విధంలో మాట్లాడడం చూస్తుంటే వింతగా అనిపిస్తున్నది. ఏం మహాబలి! మరి నన్ను వెళ్లమంటావా?" అన్నాడు వటువు.

ఆ మాటలకు విచలితుడౌతూ "ఎంత మాట! నీ అభీష్టం నెరవేర్చడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను. బాలకా! ఈ మూడు లోకాలకు అధిపతినైన నేను నీవు ఏది కోరినా ఇవ్వడానికి సిద్ధంగా వున్నాను. నిర్భయంగా అడుగు" అన్నాడు బలి.

ఆ మాటలకు పక్కున నవ్వాడు వామనుడు.

"నీ స్వాభిమానం మెచ్చదగింది. ఓ మహాబలి! నాకే స్వర్గ భోగాలు, పాతాళంలోని అనర్ఘమణి భూషణాలు, రాజభోగాలు ఏవీ అవసరంలేదు. నా పాదంతో కొలిచే మూడడుగుల స్థలాన్ని ఇవ్వు చాలు. సంతృప్తి చెందుతాను" అన్నాడు.

"అలాగే తప్పకుండా ఇస్తాను" అన్నాడు బలి ఆ వింత కోర్కెకు మనస్సులో ఆశ్చర్యపోతూనే.

అప్పటికే శుక్రాచార్యుడు ఆ వటువెవరో గ్రహించేసాడు.

అందుకే కోపావేశాలతో వాళ్ల మధ్యకు వస్తూ "దానవేంద్రా! నా హితవు ఇప్పటికైనా విని ఈ వటువు మాయాజాలం నుండి వెలుపలికిరా. ఇతను సామాన్యుడు కాడు. సాక్షాత్తు ఆ శ్రీమహావిష్ణువే. కపటంతో నిన్ను వంచించడానికి వచ్చిన ఈ సురపక్షపాతినా నీవింత ఆదరంగా, అతిథిగా భావించి సత్కరించబోతున్నది?" అన్నాడు.

ఆ మాటలు బలి చక్రవర్తిలో భయాందోళనలకు బదులు బ్రహ్మానందాన్ని కలిగించాయి.

శుక్రాచార్యునికి నమస్కరిస్తూ "మీ మాటలు నిజమైతే నన్ను మించిన భాగ్యశాలి మరొకరుండబోరు గురువర్యా! సర్వలోకాభివంద్యుడు, పద్నాలుగు భువనాలు తన ఉదరంలో వుంచి పరిపాలించే ఆ శ్రీమహావిష్ణువు స్వయంగా వచ్చి నన్ను 'దేహి' అంటూ మూడడుగుల స్థలం అర్థిస్తుంటే అంతకన్నా ఏం కావాలి నాకు? ఆ పరమ పురుషుని చేయి క్రింద, నా చేయిపైన ఉండడం మన దానవ జాతికే గర్వకారణం కాదా గురువర్యా! అనవసరపు శంకలు మాని నన్ను నా కర్తవ్యం నిర్వహించనీయండి" అంటూ "దయచేయి బాలకా! నీ పాదాలు కడిగి దానమిచ్చే భాగ్యం నాకు కలిగించు" అని ఆసనం చూపాడు.

తన పత్ని కలశంలో నుండి నీరు ధార విడుస్తుంటే భక్తి పారవశ్యంతో వటువు పాదాలు కడిగి జలం తలపై ప్రోక్షించుకున్నాడు బలి.

"బాలకా! ఇదిగో నీవు కోరిన మూడడుగుల స్థలం నీకు ధారపోస్తున్నాను. ఈ భూమండలంలో నీకు నచ్చిన భాగాన్ని స్వీకరించు' అంటూ అతని హస్తంలో జల ధార సాక్షిగా దానమివ్వబోయాడు బలి.

ఆశ్చర్యం! కలశ ద్వారం నుండి నీటి ధార వెలుపలకు రాలేదు. ఆందోళన వ్యక్తం చేస్తున్న బలిని 'సావధానచిత్తుడవుకమ్మని' ఆస్వాదిస్తూ చిన్న దర్భ పుల్లను ఆ ద్వారంలో గుచ్చి త్రిప్పాడు వటువు.

అదృశ్య రూపంలో ద్వారాన్నడ్డగించి జలధార రాకుండా ఆపుతున్న శుక్రాచార్యుని దక్షిణ నేత్రానికి తగిలింది ఆ దర్భ!

రక్తం కారుతున్న కన్నుతో ప్రత్యక్షమై బలివైపు క్రోధంగా చూస్తూ "నా హితవు పెడచెవినబెట్టి నీ వినాశాన్ని కోరి తెచ్చుకుంటున్నావు. అనుభవించు'' అంటూ అక్కడి నుండి వెళ్లిపోయాడు శుక్రాచార్యుడు.

ఏమాత్రం తొణక్కుండా తన విధి ముగించాడు బలి!

"ఓ దానవేంద్రా! నీవిచ్చిన స్థలాన్ని ఏ విధంగా ఆక్రమిస్తానో చూడు మరి'' అని చిన్నగా నవ్వుతూ లేచి నిలబడ్డాడు వామనుడు.


అందరూ దిగ్భ్రాంతితో చూస్తుండగా ఆ వామనాకారుడు క్రమంగా





# విశ్వాసం

ఏ నిముషానికి ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు. సినిమా ఇండస్ట్రీలో మొన్నమొన్నటివరకూ ఓ వెలుగు వెలిగినవారు హఠాత్తుగా కనమరుగైపోవచ్చు. 'సీతారామయ్య గారి మనవరాలు', 'సుందరకాండ' వంటి ఫ్యామిలీ సెంటిమెంట్ చిత్రాల్లో నటించిన మీనా హవా చాలాకాలం పాటు నడిచింది. కాలమే అన్నీ నిర్ణయిస్తుందన్నట్టుగా చాలాకాలంనుంచి తెలుగుతెరకి దూరమైన ఈ బొద్దుగుమ్మ యాక్షన్ హీరో శ్రీహరికి జంటగా 'సింహాచలం'లో నటిస్తోంది. ఇంతకు ముందు తాను నటించిన సినిమాల కంటే ఈ చిత్రం భిన్నంగా ఉంటుందని చెబుతున్న మీనా ఈ చిత్రం తనకి మంచి బ్రేక్‌నిస్తుందని, అవకాశాలకు నాంది పలుకుతుందన్న విశ్వాసంతో ఉంది. ఈ చిత్రం విజయవంతం అయితే మళ్లీ తన హవా కొనసాగుతుందన్న ఆశాభావంతో ఉందీ నటీమణి. చూద్దాం!




పెరగడం ప్రారంభించి నభోమండలాన్ని దాటిపోయాడు.

సువిశాలమైన తన పాదంతో ఆకాశాన్నంతటినీ కప్పివేసాడు. మరోపాదంతో భూమండలాన్ని కొలిచివేసాడు.

"భూమ్యాకాశాలలో మరి స్థానంలేదు. ఇక మూడో అడుగు ఎక్కడ పెట్టమంటావు?" అడిగాడు బలివైపు ప్రశ్నార్థకంగా చూస్తూ.

"నా తలపై మోపు స్వామీ" అంటూ ఆకాశాన్నంటుతున్న ఆ విశ్వరూపుని ముందు భక్తితో శిరస్సు వంచి మోకరిల్లాడు బలి. బ్రహ్మ కడిగిన పాదం, ఆ సురగంగ ప్రవహించిన పాదం, పరమ పావనమైన విష్ణుపాదం బలి శిరస్సుమీద పడింది. పాతాళంలోకి అతడిని అణిచివేసింది.

"బలి చక్రవర్తి! నీ దాతృత్వానికి, ఆడి తప్పని నీ సత్య నిరతికి ప్రసన్నుడినైనాను. స్వర్గ, మర్త్యాలను విడిచి ఇక ఈ పాతాళ లోకంలో సుఖ సౌఖ్యాలతో జీవించు. పరమ భాగవోత్తముడైన నీ పితామహుడు ప్రహ్లాదుడు నా నృసింహావతారానికి కారణభూతుడైనట్లే నీవు నా ఈ వామనావతారానికి కారకుడవైనావు. నీ వాంఛితం ఏదైనా వుంటే తెలుపు. తప్పక అనుగ్రహిస్తాను" అన్నాడు శ్రీమహావిష్ణువు నిజరూపంతో అతని ముందు సాక్షాత్కరించి.

"స్వామీ! మీ ఆనతి ప్రకారం ఇకపై ఈ పాతాళంలోనే నివసిస్తాను. కానీ నాదొక చిన్న కోరిక. తమరు అనుగ్రహిస్తారని అభయం ఇవ్వడంతో మనవి చేసుకుంటున్నాను. వైకుంఠవాసియైన తమరు ఇకపై నా ద్వారపాలకునిగా ఇక్కడే వసించాలని ప్రార్థిస్తున్నాను" అన్నాడు భక్తిగా నమస్కరిస్తూ బలి చక్రవర్తి.

"అలాగే! నీ ఇష్టానుసారం నీ ద్వారపాలకునిగా ఉంటాను" అంటూ వరం ప్రసాదించాడు శ్రీమహావిష్ణువు.

★★★

"ఇదీ తల్లీ! జరిగిన విషయం. ఇంద్రునికి స్వర్గాధిపత్యం తిరిగి లభించింది. భూలోకంలో దానవుల పాలన సమాప్తమైంది. కానీ ఆ మహావిష్ణువు మాత్రం తన భక్తునికిచ్చిన మాట మేరకు అతని ద్వారపాలకునిగా నిలిచిపోయారు. ఆ బలి చక్రవర్తి భాగ్యమే భాగ్యం. తన ద్వారరక్షకుడు స్వయంగా ఆ శ్రీమన్నారాయణుడే కావడంతో కన్నుల కరువుతీరా ఆయనను చూసుకుంటూ పరవశించిపోతున్నాడు. కానీ ఇక్కడి పరిస్థితే..." అంటూ చెప్పడం ఆపి శ్రీమహాలక్ష్మి వైపు భయంగా చూసాడు నారద మహర్షి.

ఆయన చెప్పినది వింటున్న లక్ష్మీదేవి దిగ్గున లేచింది.

"ఏమిటీ? ఈ సర్వసృష్టికి స్థితికారకులైన నా స్వామిని ద్వారపాలకుడవు కమ్మని వరం కోరాడా ఆ దానవుడు? ఎంతటి విపత్కర పరిస్థితి ఎదురైది నారదా! ఇక స్వామి వైకుంఠానికి తిరిగివచ్చే అవకాశమే లేదా?" అన్నది ఆందోళనగా.

"ఎందుకు లేదు మాతా! అలనాడు భస్మాసురుని బారి నుండి పరమేశ్వరుని ఉపాయంతో రక్షించ లేదా ఆ శ్రీహరి! అలాగే ఈనాడు ఆ పరమశివుని నీవు సంప్రదించి శ్రీవారిని పాతాళం నుండి తిరిగి రప్పించే ఉపాయం గోచరించవచ్చు" అంటూ సలహా ఇచ్చాడు నారదుడు.

"అవును. అలాగే చేస్తాను" అంటూ కన్నులరమోడ్చి పార్వతీ పరమేశ్వరులను స్మరించింది శ్రీమహాలక్ష్మి.

"సర్వలోకాలకు సుఖ సంపత్తులు ప్రసాదించే శ్రీమహాలక్ష్మివి. ఇలా చింతాక్రాంతవు కావడం భావ్యమా? నీ భర్తను ఉపాయంతో ఆ దాసత్వం నుండి విముక్తుడిని చేసుకురాగల సమర్థురాలవు నీవే. స్వయంగా వెళ్లి కార్యం సాధించు. ఆ! ఆ బలి దానవుడన్న మాటేగానీ దానశీలి, సత్యవాక్పరిపాలకుడు. ఈ సంగతి మరచిపోకు సుమా" అంటూ మార్గం సూచించాడు పార్వతీ సహితంగా అరుదెంచిన పరమశివుడు.

"అవును వెళతాను. నా స్వామిని వైకుంఠానికి తిరిగి తీసుకొస్తాను" అంటూ వారికి అభివాదనం చేసి పాతాళానికి పయనమైంది లక్ష్మీదేవి.

★★★

'ఆహా! కరకమలాల మధ్య బంగారు పళ్లెరంతో, దివ్య తేజస్సుతో ముఖమండలం శోభిల్లుతుంటే, ఘల్లుఘల్లుమనే అందెల రవళితో తనవైపు నడచి వస్తున్న ఆ స్త్రీమూర్తి విష్ణుపత్ని శ్రీమహాలక్ష్మి కాదు కదా!' అనుకుంటూ త్వరత్వరగా ఎదురువెళ్లి నమస్కరించాడు బలి చక్రవర్తి.

"మాతా! ప్రణామాలు! నీ రాకతో నా గృహం పావనమైంది" అన్నాడు.

ప్రసన్నంగా అతనివైపు చూస్తూ "దానవేంద్రా! నీ దాతృత్వ ప్రశంస మూడు లోకాలు దాటి వైకుంఠం చేరడంతో నిన్ను స్వయంగా ప్రశంసించడానికి వచ్చాను. నీపై అభిమానం, అనురాగం పెల్లుబుకుతున్నాయి నాలో. అన్యథా భావించక నన్ను నీ సహోదరిగా తలచి నేను చేసే ఈ

సత్కారం స్వీకరించు" అన్నది శ్రీమహాలక్ష్మి.

తను తెచ్చిన పళ్లెరం నుండి ఎర్రని కుంకుమను తీసి అతని నుదుట తిలకం దిద్దింది. బంగారు పోగులతో అల్లిన అందమైన తోరణాన్ని అతని కుడి ముంజేతికి కట్టింది. తాను తెచ్చిన మధుర భక్ష్యాలు అందించి ఆరగించమన్నది.

ఆమె చర్యలకు ఆశ్చర్యపోతూ మౌనంగా ఉండి పోయాడు బలి.

అతనివైపు చిరునవ్వుతో చూస్తూ "ఏమిటిదంతా అని ఆశ్చర్యపోతున్నావా దానవేంద్రా! ఇప్పుడు నేను కట్టిన రక్షాతోరణం మన ఇద్దరి మధ్య సహోదర ప్రేమకు, అనుబంధానికి సాక్షిగా గుర్తించు. నీ గృహం సర్వభోగాలతో తులతూగుతూ వుంటుంది సర్వదా" అన్నది లక్ష్మీదేవి.

"నీ అవ్యాజ్య కరుణామృత వృష్టిలో తడిసి ధన్యుడినైనాను తల్లీ. నీవు కట్టిన ఈ రక్ష మన మధ్య అనుబంధాన్ని ధృడతరం చేయాలని ఆశిస్తున్నాను. సోదరునిగా భావించి నా గృహానికేతెంచి నన్ను సత్కరించిన నీ మనోభీష్టమేదైనా సరే తీర్చే భాగ్యం నాకు కల్పించమని అర్థిస్తున్నాను" అన్నాడు బలి వినమ్రంగా.

"ఓ మహాబలి! పతి వియోగంతో తల్లడిల్లుతున్న నాకు నా నాధునితో తిరిగి వైకుంఠం చేరాలన్న వాంఛితాన్ని తీర్చగల సమర్థుడివి నీవే సుమా! నీ సోదరి మనోభీష్టాన్ని నెరవేర్చు మరి" అన్నది లక్ష్మీదేవి.

"అవశ్యం సోదరి! నీ మనోభీష్టం తప్పక నెరవేరుతుంది" అంటూ ఆమెను వెంటబెట్టుకుని తన ద్వారం చెంతవున్న శ్రీమహావిష్ణువు దగ్గరకు వెళ్లాడు.

"స్వామీ! మీ స్థానం ఈ ద్వారంవద్దకాదు. నా సోదరితో మీ నిజ నివాసానికి తరలి వెళ్లండి" అంటూ నమస్కరించాడు బలి.

అతనికి తన దర్శన భాగ్యం ఎల్లప్పుడూ కలుగుతూనే వుంటుందని ఆశీర్వదించి మహాలక్ష్మి సమేతంగా వైకుంఠం చేరుకున్నాడు శ్రీమహావిష్ణువు.

***

విష్ణు పురాణంలోని ఈ ఉదంతమే ఈనాటి 'రాఖీ పౌర్ణమి' (రక్షాబంధనం) పండుగకు ప్రాతిపదిక. శ్రావణ పౌర్ణమి నాడు మహాలక్ష్మి బలి చక్రవర్తిని సోదరునిగా భావించి రక్షాబంధనం కావించి తన మనోభీష్టం నెరవేర్చుకుంది. ఆమె కోరినది ఇచ్చి ఎంతో సంతృప్తిని, ఆనందాన్ని పొందాడు బలి. ఆ సాంప్రదాయం ఈనాటికీ కొనసాగుతూనే అన్నాచెల్లెళ్ల మధ్య అనుబంధానికి, ఆప్యాయతకు ప్రతీకగా నిలిచింది.

రాఖీ పండగ దగ్గర పడుతోందంటే ఉత్తరాదిలో, తెలంగాణా ప్రాంతంలో ఆడపడుచులు ఎంతో ఉత్సాహంగా రంగురంగుల రాఖీలు కొంటారు తమ సోదరులకు కట్టడానికి. రకరకాల మిఠాయిలు తయారు చేస్తారు స్వయంగా. ప్రొద్దునే కళకళలాడుతూ ముస్తాబై అన్నలకు, తమ్ములకు రాఖీలు కడతారు. ఇక మగపిల్లలు మాత్రం తక్కువేమీ కారు, వాళ్ళ ఉత్సాహంలో పాలు పంచుకుని తమ శక్తికొద్దీ కానుకలిచ్చి వాళ్ళ ముఖాలలో వెలిగే ఆనందాన్ని చూస్తూ మురిసిపోతారు. అందుకే అన్నాచెల్లెళ్ళ మధ్య అనుబంధం ఆదర్శప్రాయంగా, అన్యోన్యానురాగాలతో కలకాలం నిలిచి ఉండాలనే చక్కని సందేశం అందించే పండగ 'రక్షాబంధనం'. ఇప్పుడు విదేశాలలో కూడా భారతీయులు ఎంతో ఉత్సాహంతో జరుపుకుంటున్నారు! ★

శ్రీమహావిష్ణువు భూమిపై మోపిన పాదం ఇప్పటి బీహారు రాష్ట్రంలోని బుద్ధగయకు కొద్ది దూరంలో మోపబడిందని స్థల పురాణంలో తెలుపబడింది. బుద్ధగయకు సమీపంలో వున్నది ఈ విష్ణు పాద మందిరం. ఒకే పాదం గుర్తు ఉన్న శిలే ఇక్కడి మూల విగ్రహం. దానికే గంగాజలంతో అభిషేకాలు, పూజలు జరుగుతాయి. ఈ భూగోళాన్ని తన ఒక్క అడుగుతో కొలిచిన ఆ శ్రీమహావిష్ణువు పాదం గుర్తుగా అభివర్ణింపబడే ఈ విష్ణుపాద మందిరం దర్శించడానికి యాత్రికులు తరలి వెళ్తుంటారు.

శ్రీమహావిష్ణువు దశావతారాలలో ఒకటైన వామనావతారానికి గుర్తుగా వెలసిన ఈ విష్ణుపాద మందిరం దర్శనీయ పుణ్య స్థలాలలో ఒకటి. గయలో పిండప్రదానం చేసాక ఈ మందిరం దర్శించడం ఇహ పర సౌఖ్యాలను ప్రసాదిస్తుంది.



## నగ్నంగా ఫోజు

కాస్త ఎక్స్‌పోజ్ చేస్తేనే సినిమా ఇండస్ట్రీలో బోలెడు అవకాశాలు, డబ్బులు వస్తాయని ఆశపడే హీరోయిన్స్ బోలెడుమంది. మరి నగ్నంగా ఫోజులిస్తే? నగ్నంగా ఫోజులిస్తే కాసుల వర్షం కురుస్తుందని అమెరికాలోని న్యూ మోడల్స్ అందరూ కలసి రేట్లు పెంచాలని ఓ ఉద్యమాన్ని లేవదీసారు ఇటీవల. జాన్ అనే వ్యక్తి అమెరికా హోంశాఖలో పని చేసే వ్యక్తి మోఫో గేలరీలో నగ్నంగా నిలబడి ఫోజులిచ్చి గొప్ప పేరు సంపాదించాడు. ఫిగర్ మోడల్‌గా పని చేసి ఈ నగ్న మోడల్స్ చిత్రకారుల దగ్గర నగ్నంగా ఫోజులిచ్చి కాసులు బాగానే సంపాదిస్తున్నారు.

–శశి

